# మగవారికి మాత్రమే!

హత్య జరిగింది. అపరాధికి యిన్నాళ్ళకి తగినశిక్ష దొరికింది. ఆ నల్లని దుర్మార్గురాలు ఆఖరికి పీకపిసుకబడి రక్తంకక్కి చచ్చింది.

విశ్వం లైటు వెలిగించాడు. దుప్పటిమీద అక్కడక్కడ ఎర్రని మరకలు. ఇంకా వీపు మీద ఏదో పాకుతున్నట్టే ఉంది. అబ్బ, ఏంనల్లులు, ఏనల్లులు బాబూ!

నిజంగా దేవతలు ఎంత తెలివైనవాళ్ళు! ఏంచేస్తారుమరీ,నల్లి లేనిజాగా వాళ్ళకెక్కడా కనిపించివుండదు. స్ప్రింగు డబుల్ కుషన్ మొదలు రోజ్ ఉడ్ కాట్ వరకూ, పట్టె మంచం మొదలు పందిరిమంచంవరకూ అన్ని రకాల శయ్యలూ చూసేవుంటారు. హాయిగా నేలమీద పడుకోడానికికూడా వాళ్ళకి మనస్కరించలేదు. ఏమూలనుంచి వచ్చి అంట పొడుస్తుందో! ఈనల్లిబాధ పడలేక శివుడు మామగారి కొండమీద మంచు మేడ డాబా మీద పక్క వేశాడు. విష్ణుమూర్తి పాలసముద్రంలో పాముమీద పవ్వళించాడు. సూర్య చంద్రులు ఆకాశంమీద బిచాణా వేసి సరి దిశ తేటట్టు. ఇలాంటి విషయాన్ని అనుభవించి పలవరించిన కవి చమత్కారానికి ఒక్క నమస్కారంగాని...మానవ మాత్రుడైన విశ్వానికి మరి కన్నుమూత పడలేదు. అలా లేస్తూనేవున్నాడు అలా గోక్కుంటూనే ఉన్నాడు. అలా పక్క దులుపుకుంటూనే వున్నాడు...అలా ఆలోచిస్తూనే ఉన్నాడు.

వారానికోమారు చెవికి బాగా కీయిస్తే మళ్ళీ చెప్పకుండా పనిచేసుకుపోయే ఇంటివారి గోడమీది టిక్కుటిక్కు టక్కులాడి అలుపార్లుటంగ్ టంగ్ మనిపించేవరకూ విశ్వం వింటూనే వున్నాడు. జత లేని అతిబాధలో శశిలేని నిశరాత్రిలో బ్రహ్మచారితో సహచారిగా ఊకొట్టేదీ జోకొట్టేదీ గడియారం వారి గంటమ్మ ఒక్కర్తేనేమో!

ఇంటి ఆయన జానకిరామయ్య గుఱ్ఱు యింకా స్పష్టంగా వినిపిస్తూనే ఉంది. ఇవతల గదిలో తను తెలవార్లూ నల్లులతో జాగరం చేసి – పక్క గదిలోనే పడుకున్న ఆయన రాత్రి ఎనిమిదింటికే పడుకుని ఆరంటికల్లా లేస్తున్నాడూ! ఆ ఆరింటి కయినా ఆ యిల్లాలు అనేకం అపరూపమోగాని ఆయన్ని లేవనియ్యదే!

'పడుకోండి, పడుకోండి...ఇంకా ఆరే అయింది...అప్పుడే లేచి ఏం చెయ్యాలి... అబ్బా, ఏమిటమ్మా పాపా ఆగోల...నాన్న పడుకున్నారు ఊరుకోవే. లేచిందగ్గర్నుంచీ నిముషం విశ్రాంతి ఉంటేగా...పడుకోండి' ఆవిడ అతని పీకల వరకూ రగ్గుకప్పి పిల్లనోరు నొక్కి తలుపు వేరేసింది! ఇదేకాదు. ఆయన హాయిగా నిద్రపోడానికి ఆవిడ పడే తాపత్రయం ఇంతా అంతా కాదు. రెండు రోజులకోసారి మంచం పట్టెడ విప్పేసి ఉతుకుతూ ఉంటుంది. ఎండలో పట్టె మంచం తిరగేసి పెడుతూంటుంది. కోళ్ళ కింద పిడకలు పెడుతూంటుంది. వేణీళ్ళు సలసలా కాగేవి తెచ్చి మంచంకోళ్ళ మూలలో పోస్తూ ఉంటుంది. నాలుగుకోళ్ళ కిందా డబ్బాలలో నీళ్ళు పెడుతూంటుంది. నల్లిని నాశనం చెయ్యడం తప్ప ఈవిడకి పనిలేదా అనిపిస్తుంది. అయినా చేసింది

## అవసరాల రామకృష్ణారావు

తక్కువే అని ఆవిడ అభిప్రాయం.

"అబ్బబ్బా...మా యింట్లో ఈ నల్లులు బాగా ఎక్కువై పోయాయండీ... ఆయన ఆఫీసుపని చేసుకుని అలసలసి వస్తారా. కాస్సేపు కన్నుమూస్తే మాంచి నిద్రవేళ లేచికూచుంటారు. 'ఇదుగో బుల్లి, అదిగో నల్లి' అనుకుంటూ 'వీపుమీద ఏదో పాకుతున్నట్టుంది...ఇదిగిదిగో యిక్కడ...ఇటు వైపుగోకు... గట్టిగా...! అంటూ. దోరి కిందా దిక్కుమాలిన ముండ. దీని ముఖం మండ. నలిపెయ్యి,రాసెయ్యి' అనుకుంటూ. ఎంతకని ఈ నల్లుల వేట? అక్కడికీ నాలుగు కోళ్ళ కిందా గిన్నెలతో నీళ్ళు పెడితే ఆ సంగతి కనిపెట్టేయి కాబోలు — దూలం ఎక్కి సరిగ్గా మంచంమీద ఒకటి ఒకటి రాలుతున్నాయి! ఇంకెందారి! ఆయనఆఫీసుకివెడితే కుర్చీకింద కుషనులోనల్లి. ఇంటికి వస్తూంటే బస్సుసీటులోనల్లి. కాస్సేపు ఏ మేటినీకో వెడితే సినిమాలోనల్లి. ఇంటికివచ్చి కాస్సేపు రెస్టు తీసుకుందామనుకు నేసరికి అక్కడ కూడా ఈనల్లి శల్లోతల్లో తయారయితే ఎలా చెప్పండి? అందుకనే ఎంత జాగ్రత్తయినాపడుతున్నాను. పడతాను మీలాంటి చదువుకునే స్త్రీలకేం తెలుస్తాయి ఇలాటి బాధలు? రాత్రి పడుకుని వగలు చెప్తారు అంది ఆవిడ ఒకసారి విశ్వంతో.

అవునవును ఎవరిబాధ ఎవరికి తెలుస్తుంది? కూతుళ్ళు లేనివాళ్ళకేం తెలుసు అల్లుళ్ళ బాధ? అయినా ఈవిడకి మొగుడంటే ఎంత అనురాగం, ఎంత అభిమానం, ఎంత అపురూపం! అందరు ఆడాళ్ళూ అలాగే ఉంటారా? ఎందుకుండరూ, లేప్పోదున్న తన...

గులాబీల పరిమళం, జిలేబీల మధురసం ఒక్కసారి పలకరించి విశ్వం మనసు పులకరించింది. మెరుపుజోల...వెలుగుడోల... ఎప్పుడు, ఎప్పుడొస్తుంది ఆ వలపుబాల? ఆరు గంటలకిరువాత విశ్వంకనిన పగటికలల్లోంచి మందయాన మందమంద మందలింపులు ఎన్నో వినపడాయి.

'అబ్బా...ఏం మొగాళ్ళు బాబూ మీరు! ...అయిగుకి ఏపాలు అడదిక్కు లేకపోతే గంపనపడ చేపల్లా విలవిలాడి పోతారు ... ఏమిటేది? మానవమాత్రులు నివసించే కొంపేనాయిది?...ఎవరో కాపురం చేస్తుందండీ మీతో యింట్లో...రామరామ... దీన్ని తుడిచి ఎన్నాళ్ళయిందీ?'

'చంటిపిల్లాడిలా యిలాగేనా కాలేజీ పుస్తకాలు చిందరవందరగా పారెయ్యడం? ఈనోట్ బుక్ యిలాగేనా సగం తెరిచి ఓమూల పారెయ్యడం? ఈ సిగరెట్టుపీకలన్నీ ఇంత జాగ్రత్తగా దాచారెందుకూ? మీకు పుణ్యముంటుంది. ఓసారి అవతలికి కదులుదురూ బాబూ కాస్త గదిశులిపి శుభ్రంచేస్తానూ... ఈగది తుడవగా వచ్చినమట్టితో రెండు మట్టి యిళ్ళు కట్టించొచ్చు...'

'ఎక్కడ చూసినా ఏం మరకలమ్మా గదిలో...కాఫీ మరకలు, నూనె మరకలు... సిరా మరకలు సిగరెట్టుపీక తుడిచినమరకలు... నావలకాదు బాబూ యీ గదిని బాగు చెయ్యడం...'

ఇంటిశుభ్రం లేకపోయింది సరే, ఒంటి శుభ్రమేనా లేదమ్మా ఈ మనిషికి...ఇంకా అలా చూస్తారేమిటండీ ఇస్త్రీలు ఆసులా మొహం మీరూను! నేను డబ్బులిచ్చుకుంటానుగాని ఆ జాతీయ క్షౌరశాలలో గడ్డం గీయించుకురండి. ఆ తల కాస్త పైకిదువ్వుకోండి చూళ్ళేకుండా ఉన్నాం...కొంచెం పౌడరద్దుకోండి మరేం పాపం కాదు.'

'చాలుగాని ఆ పక్కమీంచి కాస్తలేచి యివతలికిరండి...రమ్మంటే ... ప్లీజ్ ...

ఇదేంమంచం బాబూ ఈ కన్నాలలో నలుశేం ఖర్మ...బల్లులా...ఇంకా చెప్పా లంటే పిల్లులేపడతాయి...లేవండి దులుపు తాను...అబ్బ...లెమ్మంటే'

'ఎక్సలెంట్ !' అని తనకు తెలియకుండానే అరిచాడు విశ్వం...దానితో అతని కలలోని వెలలేని దృశ్యం అదృశ్యమైంది. 'ఎంత హాయి! ఏమి జాయి!' అనుకున్నాడు విశ్వం. అతని కంటికి అప్రయత్నంగా నవారు మీద షికారుచేస్తున్న నల్లి కనిపించింది. హాత్య హాత్య చేయ. దానికి అతనికి ఇష్టం లేకపోయింది. 'ఇంకెన్నాళ్ళు నీ ఆటలు!' అని మాత్రం అతని మనసు సగర్వంగా ప్రశ్నించింది. దానిమీద కసికొద్దీ అన్నట్టు అప్పటికప్పుడు వాళ్ళమ్మకు ఉత్తరం రాశాడు.

'అమ్మా, నేనిదివరకు రాసిన ఉత్తరం అందేఉంటుంది. ప్రస్తుతం ఇలా రాయవలసివచ్చింది...మరోలా అనుకోవద్దు. నీవు కోరినవిషయం నాకేం అభ్యంతరం లేదు...పెద్దవాళ్ళు మువ్వు అన్నయ్యా ఎలా అంటే అలాగే...ఏయ్యీ పూర్తయ్యీదాకా ఆగాలనే పట్టింపుకూడా నాకు ఇప్పుడు లేదు...ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తాను.

విశ్వం—



ముగ్గురు ఋషులు తపస్సు చేసుకుంటున్నారు. ఒకగుర్రం వారిపక్కగా దూసుకుపోయింది. అది వెళ్లిపోయినతరవాత ఐదేళ్లకి ఒకఋషి పక్కాయనవేపు తిరిగి 'ఇపుడు ఇలా వెళ్లిన గుర్రంతోక తెలుపు' అన్నాడు.

ఇది జరిగిన మూడేళ్ళ తరవాత పక్కాయన మందహాసంచేసి, 'కాదు నలుపు' అన్నాడు.

ఇంకో రెండేళ్లకి మూడోఋషి కొంచెం చిరాకుపడి "మీ రిలా చీటికీ మాటికీ పోట్లాడుకుంటే తపస్సుసాగదు. నేవెళ్తా" అని లేచిపోయాడు.

* * *

అవతల గోళ్ళెం పెట్టిన చప్పుడైంది. పెళ్లి అయినవారి అనుభవాలూ, అవనివారి అంచనాలూ...అమ్మలక్కల తలపు లన్నీ తలుపు దగ్గరే ఆగిపోయాయి. లోపలికి వచ్చిందీ, బయటకు వెళ్ళలేనిది శేషులు ఒక్కతే. అనుభవం లేకో ఆనందం భరించలేకో అయిదు నిమిషాలు ఆలోచించి పానుపు మీద విశ్వం...ఒణికిపోతున్నా 'ఆ' భాషలో హాస్యం తొణికించాడు. 'కక కబు కయ'

ఒతొంగికొని ఆ అమితాంగి మింగినట్టు చూసింది. చూస్తూ నవ్వింది. నవ్వుతూ దగిర కొచ్చింది. ఒస్తూ విశ్వం ధైర్యం ఎక్కువ చేసింది. దానితో అతడు 'బతికుండగా కీర్తిశేషుడైన రంగరాట్కవి' చేత పావలాయిచ్చి రాయించుకుని కంఠతా పెట్టిన ప్రాసబాస కవుపుతిరా ఏకగావు పెడదామనుకున్నాడు. 'నా మనసే లందివానువి, నా ఫిడేలు కమానువి......

'......అవునవును. మీదాని సమానని ...మీ యింటి జవానుని...అడవిలో మానుని...అడవాన్ని నన్నెందుకు ఏడిపిస్తారు? నన్నెందుకు ఎతిపొడుస్తారు?' ఆ సుకుమారి కుమారి మారి భోరుమంది. చదివిసి గొటిన ప్రేమపాఠం కథానాయకుడు ఆ నోరెంగని చిన్నదాన్ని ఊరుకోపెట్టేసరికి చేతిరుమాలుతో తనకళ్ళు అద్దుకోవలసి వచ్చింది.

ఆతరువాతి ఏడు మల్లెపువ్వులెత్తు ఆ ఎత్తీ కిన్నది అడిగిన ప్రశ్నలూ చేసిన భోగట్టాలూ చెప్పుకోతగినవి.

"మీ అన్నదమ్ములు ఆస్తి పంచుకున్నారా? ఒక్కొక్కళ్ళకి ఏమాత్రం ఒస్తుందీ? ఇంతకీ ఈ యిల్లు ఎవరికీ?'

'మా వగారు అత్తగారిమాట జవదాటరుట, నిజమేనా?'

'అన్నట్టు మీ అమ్మగారి కేమాత్రం నగలున్నాయి? ఆవిడ తరువాత ఎవరికి వస్తాయో!?'

'మీ పెద్దక్కయ్య మొగుడు చిన్నప్పుడే పోయాడా? ఆవిడకి అత్తగారి వైపున ఏంరాదూ? మరి ఎప్పుడూ యిక్కడే ఉంటారేం?'

'మీ చిన్నక్క మొగుడికి ఎంతజీతం? ప్రతి పండుక్కీ యిక్కడికి పిలుస్తారా? బట్టలూ అవీ బాగా పెడతారా?'

'మా తోడికోడలు పురుడు యిక్కడే పోసుకుందటేం? మా అత్తగారు పంపరా? వాళ్ళు తీసికెళ్ళరా?'

'మీరంటే యింట్లో అందరికీ యిష్టమేనా?... యింటికోడల్ని కాబట్టి తెలుసుకుందామని అన్నీ బాధ్యతగా అడుగుతున్నాను. మరోలా అనుకోకండేసుమండీ'

విశ్వం యీ ప్రశ్నలన్నిటికీ జవాబులు చెబుతూ చెబుతూ మొట్టమొదట 'బహువిధాలా భారీగా తోచే భార్యని భరాయించడం భారంకదా!' అని ముక్కుమీద వేలేసుకున్నాడు. తరువాత 'శతవిధాలా సహధర్మచారిణి అయిన దాన్ని అనుమానించడం నేరంకదా!' అని గుండెమీద చెయ్యేసుకున్నాడు. అన్ని జవాబులూ విని శేషులు మొహం విచారంగా ఉండడం అతనికి ఆశ్చర్యం కలిగించింది.

'ఎండలోంచి నీడలోకి వచ్చాననుకున్నాను... నీళ్లలోకని నాకేం తెలుసూ? మా అమ్మకి మేం ఎనమండుగురు ఆడపిల్లలం. మా చిన్నక్కకి ఏడుగురు ఆడపిల్లలు. మా ఒల్లెక్కకి అయిదుగురు. నాకు కనీసం నలుగురు ఆడపిల్లలైనా పుడతారు. మీ చదువూ ధోరణీ చూసి మీ జీతం నాలుగొందలు దాటేటట్టు కనపడదు... వచ్చే పాయ్యే కొంప... లెక్కచూసి మనిషికి ఎకరన్నర రాని ఆస్తి... సరి... మీ పెద్దక్క, పిల్లలు తప్పరాయె... ఇక యీ పిల్లలకి పెళ్ళిళ్లు ఎలా చేసేది? ముదూ ముచ్చట్లూ ఎలా తీర్చేది?'

ఆడాళ్ని పాటలగంధులు అంటారు. 'మాటల గంధులు' అని ఎందుకనరో అనుకున్నాడు విశ్వం. పెళ్ళినాటి ప్రమాణాలు సంస్కృతం. మనకి బోధపడవు (సినిమా చూసేతప్ప) అయితే కార్యంనాటి కబుర్లు ఇంత ప్రాకృతమా?
విధి కృతం యింత వికృతమా! అనుకున్నాడు విశ్వం.

* * *

అయిదేళ్లు గడిచాయి. విశ్వం యిప్పుడు అసిస్టెంటు యింజనీయరుగా రెండువందలయాభై డ్రా చేస్తున్నాడు. ఋదిగా లక్షణంగా అయిదుగురు పిల్లలతో తులతూంచి కాపురం చేస్తున్నాడు. అతని జీవితంలో చెప్పుకోదగ మార్పులేవీ లేవుగాని ఒకనాడు బస్సులో యింటికి వస్తూంటే అతనికి రోడ్డు

# ★ మగవారికి మాత్రమే! ★

మీద తను కాలేజీ చదువు వెలిగించే రోజుల్లో అద్దెకున్న యింటాయన కనిపించాడు. పలకరిద్దామనుకొనేసరికి బస్సు కదిలిపోయింది. ఆ యిల్లు...ఆ యింటావిడ...తినగది...నల్లుల మంచమూ యివన్నీ ఒకదాని తిరువాత ఒకటి జ్ఞాపకం వచ్చి భారంగా అడుగులు వేసుకుంటూ యిల్లు చేరుకున్నాడు...అయిదు నిమిషాలు ఆ పీటమీద ఏం కూచున్నాడో నాలుగు మెతుకులు ఎంగిలిచేసి లేచి గదిలోకివెళ్లి పరధ్యానంగా పడుకున్నా...అయిదు నిమేషాలు ఏం సుఖపడ్డాడో అంతే...ప్రవేశించింది...తగనిగోల...ఉరుముడోల...పిడుగుబాల!

'మూడోవాడికి నాలుగురోజుల్నుంచీ చెవి పోటుగా ఉంది, ఆ చలపతిరావుకి చూపించమంటే...ఆరే సరికల్లా పక్కమీద పానుపేశారా? ఇంత పట్టించుకోకపోతె నే ఎలా చావనండీ? చంటివాడికి పౌడర్లు తెచ్చారా? అవేం ఎందుకు తెస్తారూ? అన్నిటికీ నే ఉన్నాగా జీతంలేని నౌకర్ని! బెల్లంకొట్టిన రాయిలా మాటాడరేమండీ? ఆఖరికి యిలా కొరకరాని కొయ్యలా, మేలిరకం మేకులా తయారయ్యారేమండీ! సంసారంలో మొగుడూ పెళ్ళాలు ఒక ఒరలో కత్తులా ఉంటే ఎలాగండీ, ఒక కాడి ఎద్దులా ఉండాలిగాని...అంటే అనుకోకూడదుగాని మా బుల్లెక్క కాపురంచూస్తే ముచ్చటేస్తుంది...దాని మొగుడు అది గీచిన గీటు దాటడు...అదే బంగారపు పువ్వుల పూజ చేసిందో...నాలాంటి దిక్కుమాలిన దానికి అంత అదృష్టమా! అయ్యో అమ్మా, పుటగానే నా పీక ఎందుకు పిసికేశావు కాదే!'

వెక్కి వెక్కి ఏడుస్తున్న శేషులువైపు విచిత్రంగా చూశాడు విశ్వం...అతనికి అప్రయత్నంగా వలులు జ్ఞాపకం వచ్చేయి. వలి పుట్టుకగురించి అతడు చదివిన కథ ఒకటి అతన్ని వెక్కిరించింది. ఈ రోజుల్లోకి కాస్త తెగించి తెనిగిస్తే ఆ కథ యిలా చెప్పకోవచ్చు.

ఓ తల్లికి ముగ్గురు కూతుళ్ళు. ముగ్గురికీ పెళ్ళిళ్ళు చేసి కాపురానికి పంపిందావిడ. ఆరు నెలలు తిరక్కుండా అనుకోకుండా ముగ్గురూ ఒక్కసారే పుట్టింటికి తిరిగి వచ్చి 'అమ్మా!' అని బావురుమన్నారు. ఒక్కొక్కరూ తమ బాధలు వెళ్ళబుచ్చారు.

'నా మయ్య నాకు కాస్త జబ్బుగా ఉండి లేకపోయి మీ అల్లుడుగార్ని అడగలేక అడగలేక 'కాస్త చెయ్యి కాల్చుకుందురూ' అన్నా. చేశారు తల్లి వంటా మన యింటా వంటాలేదు...ముద్ద నోట్లో పెట్టుకుంటే కిందకి దిగదు, పైకి రాదు...నాతల కొట్టేసినట్టయిపోయింది...రేపొద్దున్న మా స్నేహితురాళ్ళు నలుగురూ కలుసుకుని మాటాడుకుంటున్నప్పుడు 'ఏమే, మీ ఆయనకి వాలుగు పనులూ వచ్చా?' అని అడుగుతే ఏం జవాబు చెప్పను? మా పెదరు బావ ఎనిమిదయ్యే సరికల్లా పీటా కంచం వేస్తే...మా అక్కయ్య లేవలేక లేవలేక కళ్ళుతిరుగుతూ ఒళ్ళు తూలుతూ ఎలాగో కూచుని అరసేరు పెసరటగా ఖాళీ చెయ్యడం మనం ఎరగనిదా? అంతేగాని ఏదో చెప్పక చెప్పక పని చెబితే ఇలా తగలేస్తే పడగలమా? అక్కడ నిలబడగలమా?... ఈయన పగవాడుగాని మగవాడు కాదనిపించి లేచి చక్కా వచ్చేశానంతే'

'అయ్యో బతుకు! చెబితే మా ఆయన సంబడమే చెప్పాలి. ఆయన ఆజన్మ విరోధిగాని భర్త కాదు. లేకపోతే 'అయ్యో తీగలాంటి మనిషి, పువ్వులా వాడిపోవాలే' అన్న జ్ఞానం ఆయనకుంటేగా! మీరు చెబితే నమ్మరు. మూడు పేటల చంద్రహారం తెచ్చి మెళ్ళో పడేశారమ్మా...ఈ బరువుకి ఈ సుకుమారి ఓపగలదా లేదా అని ఉండాలంటావా? ఇంకేం చెప్పను...మెడ సోడా వేసి అప్పడంలా దద్దుర్లెక్కిపోయింది. ఇక తల నొప్పి ఏమిటో నె చెప్పలేను. పది మైళ్ళ దూరంలో ఉంది పోనీ ఓసారి విశాఖపట్నం తీసుకెళ్ళి మెడా అదీ ఎక్సరే తీయించాలంటావా? అంత సరసత ఏది? ఆఖరికి 'తీసుకోండి యాస్ప్రో' అని ఆ రేడియోవాళ్ళే నోటమ్మటేనా వచ్చింది గాని ఆయన నోటమ్మట రాలేదు. ఇక ఈ గోల పడలేక పోయాను. చాలుతల్లి చాలు...సంసారం అంటే ఇంత అంధకారం అని పోల్చుకోలేకపోయాను...తిన్నగా యింటికి టిక్కెట్టుచ్చుకున్నాను.'

'ఎందుకర్రా మీ వెర్రిగాని మనసూ మనసూ కలవకపోయాక ఒకరినొకరు పోల్చుకోలేకపోయాక సంసారిగృహాలకన్న సన్యాసిమఠాలు నయంకదూ! చిన్నపాటితో మా ఆయన హుందాతనం బయటపడింది. ఏదయినా ఎన్నాళ్ళులెండి! అంగుళం కోటాకొడితే అగిబరాటాలాంటి అసలు రూపం దాగుతుందా? మా అత్తగారింటో అందరం కలిసివున్నంతకాలం నేను పట్టించుకోనేలేదు. ఈమధ్య మేం వేరింటికాపురం వెలిగించాంకదూ...మొదటగా 'జాముచ్చట...' ఏమీ లేదు, తెల్లారేసరికి ఎనిమిదిన్నరా అవకుండా లేచిపోతానా...లేచి వీధిలకి మొహం కడుక్కుందామని వచ్చాను. మరచెంబులో నీళ్ళూ...వక్కని ఏడుకొన్న టూత్ పౌడరుపాటం ఉన్నాయి...చేతిలో కత్తివుంటే అప్పుడే పొడుచుకుచచ్చేదాన్ని.. పరువు, మర్యాద, కుటుంబగౌరవం, సేటస్, ప్రిస్టేజ్ ఈయన కొంచెమేనా ఆలోచించారా? రాజకుమారికి పచ్చగడ్డి పెడతారా? ఇంత సాహసమా! ఇంత అవమానమా! అంత ఒక్కలేక విశపంచ చేరి అనుకున్నారా? కాలేట్ టూత్ పౌడరు అక్కడ పెడితే కాళ్ళతో తన్నేసేదానిని నా మర్యాద ఏడు కానలో కలుస్తుంది? అమ్మా, యేం చెప్పను! కునుకు కరువైపోయింది, కడుపు

(45-వ పేజీ చూడండి)

తాజాగాను, సువాసనగాను ఉండును




పంకజ్
శాండల్
టాయిలెట్ సోపు

శరీరమును కోమలముగాను
అందంగాను, పరిమళంగాను ఉంచును

పంకజ్
సోప్స్ &
ఆయిల్ మిల్స్,
కొచ్చిన్.

## జీవనలీల

(19 వ పేజీ తరువాయి)

ఉన్నా లేకపోయినా తనంటే ఒకరికైనా హృదయం నిండా ప్రేమ ఉంది...ఇక్కడున్న వాళ్ళు వీటన్నిటినీ సులభంగా అనుభవించవచ్చు. పరాయి ఇంట్లో ఉన్నట్లు రోజులు గడపటంవల్ల లాభమేమిటి?

మర్నాడు ఉదయం పరాన్ ఇంటికి వెళ్ళాడతడు. పరాన్ ఆ రోజునా యింట్లో లేడు. సోకుదా వసారాలో కూర్చుని ఉంది. గొంతుపుండు చూపించుకోటానికి వాజత్పూర్ వెళ్ళాడు పరాన్.

ఊళ్ళో తను యింటికి దగ్గరలోనే ఉన్నాడు డాక్టర్ శశి. ఊళ్ళో అతడి ఆస్పత్రి ఉంది. అయినా గొంతుపుండు చూపించుకోటానికి పరాన్ వాజత్‌పూర్ వెళ్ళాడు. కోపంతో శశికి ఒళ్ళు మండిపోయింది. పరాన్ తననిలా అవమానించగలడని అతడెన్నడూ ఊహించనైనా లేదు. ఓరోజున ఏదో కాస్త కటువుగా మాట్లాడాడని అతడిని నిర్లక్ష్యంచేసి, చికిత్సకోసమై వాజత్ పూర్ వెడతాడా పరాన్? పట్టుదలకేం తక్కువలేదు పరాన్‌కి! వంటచేస్తోంది కుసుమ వచ్చి ఎత్తుపీట తెచ్చి వేసింది.

"ఉహూఁ కూర్చోను" అన్నాడు శశి.

"కూర్చోనాయనా, కూర్చో, ఇంటికి వచ్చిన వాళ్ళు కూర్చోకుండా వెడతారా ఎక్కడైనా? 'నీకు వేరేపని ఏదయినా ఉంటే వెళ్ళు వాజత్ పూర్. అంతే కాని, మన శశి ఉండగా నువ్వు మరొకరికి పుండు అదీ చూపించుకోవద్దు. ఎంత పరకాయ డాక్టరైతే మాత్రం మన శశికంటేనా?' అని ఎన్నో విధాలా చెప్పాను బాబూ! దానికేమనుకున్నాడనుకున్నావ్? ఒత్త తెలివి తక్కువ సమాధానంతే అది: "చినబాబుగారు హడావిడిగా ఉంటారెప్పుడూ. విసుక్కుంటారు. వారిని ఇబ్బందిపెట్టి ఏం ప్రయోజనం, అన్నాడు" అన్నది సోకుదా.

ఇదివరకు ఇలాంటి మాటలకి ముసిముసినవ్వులు నవ్వుతూండేది కుసుమ. కాని ఇవాళ ఆమెముఖంలో నవ్వు కన్పించలేదు.

"చినబాబుగారి మందు తీసుకోవటంమూలంగా పుండు పెద్దదయిందిగా: అందుకని వాజత్పూర్ వెళ్లాడు" అన్నది పైగా.

సోకుదా భగ్గుమంది. "అందుకని వెళ్ళాడా వాజత్పూర్! ఆ! నీతో చెప్పి వెళ్ళాడు కాబోలు అందుకే వెడుతున్నావని. ఈ మాటలు నువ్వు కల్పిస్తున్నవి. నోటికి వచ్చినట్లల్లా మాట్లాడుతుంటావ్ నీకెందుకు—నువ్వు వంటింట్లోకి వెళ్ళరాదూ?"

శశి నిజంగానే కుసుమ నవ్వు చూడ్డామని ప్రతీక్షిస్తున్నాడు.

ఇంతసేపటికిప్పుడు నవ్వింది ఆమె. "నేనెందుకు కల్పించి చెపుతా పత్తెయ్యా, వెడుతూ వెడుతూ మీ అబ్బాయి నాతో చెప్పిన మాటలే ఇవి. నాతో అన్న మాటలేవో నే చెప్పాను. అంతే..." అన్నది కుసుమ.

కొంచెం నొచ్చుకున్న మనస్సుతోనే ఇంటికి తిరిగివచ్చాడు శశి. పరాన్ ఏమనుకుని ఉంటాడు! ఆ రోజున తానిచ్చిన మందుకి పరాన్ గొంతుపుండు కాస్త పెద్దదయితే అయివుండొచ్చు. దానికేమీ ఆశ్చర్యంలేదు. ఆ మాత్రానికే భయపడిపోయి వెళ్ళాడా పరాన్? తన చికిత్సమీద విశ్వాసంలేదా అతడికి?

—ఇంకా వుంది]

## మగవాళ్ళకి మాత్రమే!

(26-వ పేజీ తరువాయి)

చెరువై పోయింది, బ్రతుకు బరువై పోయింది. ఎవరైనా ఎన్నాళ్ళు భరిస్తుంది చెప్పు?'

మళ్ళీ ముగ్గురూ ఒక్కసారి 'బావురు' మన్నారు. తల్లికూడా శ్రుతి కలిపింది. ఎలాగో నిలదొక్కుకుని ఆమె అంది:

'అయ్యో, తల్లి ఎంతెంత కోరలుపడారే అమ్మ, పడి ఇంకా ఎలా బతుకున్నారే మా అమ్మ! ఎంతటి ఓర్పుతల్లి మీది! సీతను మీ పక్కన నిలబెడితే సిగ్గుతో తల వొంచుకోగునే! మీకథలు వింటే తడారిపోయిన ఎడారి భూదేవిగుండె అయినా భళున బ్రద్దలవదునే! ఎవరెవరికో యెందుకు, మొన్న మీనాన్నా ఇలాగే తయారయ్యారు. ఏమీలేదు, ఈ మధ్య యిద్దరం భోజనాలు చేసి వీధిలో కూచుని కబురు చెప్పుకొంటున్నాం. అలా సినిమాబండీ వెళ్లింది. 'మానాన్న ఒక్కటి అలుసే' అనే సినిమా. నాకుమాత్రం చూడాలని ఉండదా చెప్పు? మీనాన్నలాంటి సుడివాళ్లు కానుకోలేరనే అంది మీద లాటి కోయలంత అక్షరాలతో 'నేనే చూడండి' అని రాశారు. అవాళే చూడకపోతే వాళ్ళేమనుకుంటారు చెప్పు? అవాళ లేదు, మర్నాడు లేదు, మూడోనాడు లేదు! ఇక ఈరంపపు కోత భరించలేకపోయాను. ఒక్కటే ఏబుతా వినండి, అమ్మ, మొగాళ్ళు అంతా మోసగాళ్ళు...మొదటిరకం మొసళ్ళు. ఆడాళ్లు అంతా అమాయకురాళ్లు. అడుగడుగునా అరళ్ళు...ఈ కాపురాల తిప్పలింక చాలుగాని పదండి అమ్మమ్మ దగరకి పోదాం.'

'ఆగండి' అని అటకాయించాడు అన్నిచోట్లా తిరిగే ఆదిదేవుడు. 'మీరు ఒకచోటికి వెళ్ళి సుఖపడేదేమిటి? అంతులేని మీ అసంతృప్తి తీరేదేమిటి? గొంతెమ్మ కోర్కెల కోమలాంగు లందరూ జల్లులై కురవండి.' అని శపించాడు. అంతే. వాళ్ళు జల్లులయి పోయారు.

* * *

చిన్నప్పుడు ఈ కథ విన్నప్పుడు విశ్వం 'భలే, భలే' అని సంతోషించాడు. ఇప్పుడు 'అరె, అరె' అని విచారించాడు. ఈ పరిస్థితిలో అతనికి అర్థం నచ్చలేదు. ఎంత రక్తం తాగినా జల్లికి తృప్తి ఉండదు. ఇంకా కుడుతూనే ఉంటుంది. దాని దాహం తీరకుండానే మనం చంపేస్తాము. అలా దాహం తీరని జల్లులన్నీ...ఆడవాళ్ళయి పుడతాయి. అవును...అదే నిజం...ఇంటి పనులన్నీ చేసుకొచ్చి మళ్లీ శేషులు అందుకుంది:

'ఇంగితజ్ఞానం లేకపోయాక ఇంజనీరు అవుతేనేం, ఇంగ్లండు కెళ్ళి తిరిగొస్తేనేం? మా చిన్నన్నయ్య రామకృష్ణ పేనయింది బియ్యేడీ అయినా కలెక్టరు భోగం అనుభవిస్తున్నాడు. వాడూ, మా వదిన కారదా సినిమా కెడుతూంటే చూడ వేడుకగా వుంటుంది. నేనూ ఉన్నాను...ఏ వేళ చూసినా వేరిలా వురుల్లా అనుకుంటూ...నేనూ ఆయనా పిలల్లా ఖర్మంచాలక రిక్షా ఎక్కి సినిమాకి వెడితే వేరే బొమ్మల కొలువు పెట్టనక్కర లేదు...చూసి నవ్వనివాడిది పాపం...ఎందుకొచ్చిన బతుకిది!'

శేషులు అరచి అరచి పడుకొన్న తరువాత విశ్వం ఆలోచనలు మళ్ళీ తలెత్తాయి. నిజం చెప్పాలంటే జల్లి బాధపడలేక అతను పెళ్ళి చేసుకున్నాడు. జల్లిబాధ పోయిందా? అతను తెటు వేసి చూశాడు. అవాళ తనమీద కోపం వచ్చి శేషులు భోంచెయ్యలేదు... మంచం చివరికి చుట్టుకొని పడుకుంది... జల్లని చీర కట్టుకుంది...సరిగ్గా చూస్తే ఎలా ఉంది? జల్లి! విశ్వం ఏడవలేక నవ్వుకున్నాడు...మొగవాడు ఎంత పిచ్చివాడు! ఎక్కడో బస్సులో ట్రాములో రిక్షాలో సినిమాలో ఆఫీసులో స్కూలులో, హోటలులో జల్లి ఉందని భయపడి ఇంటికొస్తాడు. నిజానికి ఎక్కడుంది జల్లి? తన పక్కపక్కనే... పక్కలోనే! ★